స్కెచ్ :

# మాధవీలత

రచన: శ్రీ గుడిసేవ వెంకటేశ్వరరావు

లతాదేవీ !

మీరు శ్రీమతయ్యారన్న వార్త నిన్ననే ఇంగ్లీషు పత్రికలో చదివాను. శ్రీమంతులైన మీ నాన్నగారు వచ్చిన బంధుమిత్రులందరికీ అభివందనలు తెలుపుతూ చేసిన ప్రకటన అది. మీ వధూవరుల నిద్దరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. నీవు లోగడ వ్రాసినట్లుగా మన వివాహానికి అంగీకరించనందుకు, మీ నాన్నగారి పైన నాకెలాంటి కోపమూ లేదు. ఒక బాధ్యత గలిగిన తండ్రిచేసే పనినే ఆయన చేసారు. అందుకాయనపైన కోపగించుకోవటం దేనికి ! ప్రతి విషయాన్ని వ్యక్తి తన సంబంధమైన పరిధిలోనే పరిష్కరించ పూనుకోవటం ధర్మవిరుద్ధం. ఆ సమస్యకు సంబంధించిన వివిధ వ్యక్తుల్ని, మంచి చెడుల్ని, ముందు వెనుకల్ని బేరీజు వేయగా వచ్చిన ఫలితాన్ని అమలు జరపడమే గదా ప్రతివ్యక్తి కర్తవ్యమూను ! మీ నాన్న అదే చేసారు. అందుకాయన్ని ద్వేషించడమంటే ధర్మాన్ని ద్వేషించడమే అవుతుంది.

నాకు అనుభవం నేర్పిన సత్యాన్ని నీ ముందుంచుతాను. లతాదేవీ ! ఈ ఎడబాటులో ఒక మహదానందంతో పాటు ఒక మహత్తర త్యాగంకూడా ఇమిడివుంది. నాకున్నదేదో త్యాగం చెయ్యగలిగానన్న తృప్తితోపాటు ఆ మహదానందం కూడా నన్ను ముందుకు నడుపుతోంది. ప్రేమ లోతులు తెలుసుకోవాలంటే ఇలాంటి మహత్తర అనుభవలే అందుకు శరణ్యం. అలా కానిరోజున ఒక్కొక్కప్పుడు ఆ ప్రేమతత్వం సంకుచిత్వంతో కుంచించుకు పోయే ప్రమాదం కూడా వుంది.

ప్రేమ ! రెండంటె రెండే అక్షరాలు కాని దాని పరిపూర్ణ స్వభావాన్ని తెలుసుకోగలవారు నూటికో కోటికో ఒకరుంటారేమో ! అందుకెంతో సాధన అవుసరం. నిజంగా తన భార్యను ప్రేమించిన ఏ భర్తా ఆమె మరో వ్యక్తిని ప్రేమిస్తే కోపంతో దూషించి కత్తి తీసుక హత్య చెయ్యలేడు. అది స్వార్థంతో కూడిన ప్రేమ దానిని కామమని పిలిస్తేనే బాగుంటుందేమో ! ప్రేమకూ కామానికీ మధ్య అనన్యమైన అఖాతముంది ప్రేమను మేరు పర్వతంతో పోలిస్తె కామాన్ని అల్పాతి అల్పమైన మంచుకొండతో పోల్చవచ్చునేమో ! ఆ మంచుకొండ ఏనాడైనా కరగి పోవచ్చును గదా ! !

కాని ప్రేమ ఈర్ష్య, ద్వేషం, సుఖం దుఃఖం మొదలగు అవస్థలన్నిటికన్నా అతీతమైన ఒక మహత్తరశక్తి. మనదైనిక జీవితంలో ఒక్క మాతృప్రేమ మాత్రమే ప్రేమ అని పిలువబడేందుకు అర్హమైంది మహాత్ముడు, బుద్ధుడు, క్రీస్తు, వీళ్ళప్రేమ పరిపూర్ణప్రేమ. వాళ్ళు ప్రేమమూర్తులు. ప్రేమలోనే దేవునితనుగొన్న మహానుభావులు- ఆప్రేమ సామాన్యులకు వర్షం లాంటిది. వెన్నెలజల్లు లాంటిది. దానికి ఎక్కువ తక్కువలేవు, పవిత్రాపవిత్రాల ప్రసక్తే లేదు, శత్రువులు, స్నేహితులు అనే భేదభావం ముందేలేదు.

లతాదేవీ ! నిజంగా అంతటి మహితాశక్తిని ఆర్జించగలవాడెంతటి ధన్యుడు ! ఎంతటి ఐశ్వర్యవంతుడు !! అంతటి ప్రేమ భావనముందు సమస్త ఐశ్వర్యాలు దిగదుడుపు లతాదేవీ! నిజంగా మరోవ్యక్తి తనను సేవించటం లేదనీ, ప్రేమించటం లేదనీ ఎందుకు బాధపడాలి ! ముందు ఆగుణాలు తనలో వున్నవో లేవోనని యోచించరెందుచేత ? ఒకవేళ వున్నపక్షంలో మరోవ్యక్తికిలేని మహాసంపద తనకున్నందుకు ఆనందించాలి గాని విచారించటమెందుకు ?

ఒకప్పుడు నిన్ను నేను ప్రేమించినందుకు నీవు పరధీనవైన ఈరోజున కూడా విచారించటంలేదు పైపెచ్చు పరమానందాన్ని చవిచూస్తున్నాను. కారణమేమంటే నాలాంటి సామాన్యులకు ప్రేమభంగము ఉత్తమ గురువు. కళాస్వరూపులైన మహామహులకది మహోత్తమ గురువుకూడాను. ఆ ప్రేమభంగమే కాళిదాసు మహాకవిచేత మేఘ సందేశ మహాకావ్యాన్ని లోకానికందించేలా చేసింది శ్రీరామచంద్రునిచేత అపార పారావారానికి ఆనకట్టను కట్టించింది. లోకకంటకుడకు దశకంఠుని బారినుంచి లోకాన్ని విముక్తి మొనర్చింది.

లతాదేవీ ! నేను నిన్ను ప్రేమించిన మాట వాస్తవం అంతమాత్రంచేత నీవు నాదానివికావాలని కోరటంలో ఎంత స్వార్థం ఇమిడివుంది ? నిన్ను ప్రేమించి నేను ప్రేమపూర్ణుడనయ్యాను. అంతకు మించిన సార్థకత మరేమి కావాలి ?

నా శేష జీవితాన్ని ప్రేమమయంగా చేసుకో దలచాను. ప్రేమామృతాన్ని పానంచేయ సంకల్పించాను. ప్రేమనే ప్రేమించదలచాను. ప్రేమలోనే జీవించ నమకట్టాను. ప్రేమించటమే నాజీవిత పరమార్థంగా నిర్ణయించుకున్నాను. సర్వాన్ని ప్రేమించదలచాను. ప్రేమనే ఆరాధించదలచాను. ప్రేమలోనే ఐక్యం కాదలచాను.

అది మహత్తరప్రేమ. ఆనందప్రేమ. ఈచరాచర ప్రకృతంతా ఆ ప్రేమలో నిబిడీకృతమైవుంది, ఆ పరమాత్ముడు సహితం అందులోనే దర్శనమిస్తాడు. ఆ ప్రేమలో ఎడబాటు అనేపదానికి ఆస్కారమేలేదు, నా హృదయకుహరంలో భావించుకొన్న వ్యక్తి వరులకంట పడక

(తరువాయి 20వ పేజీలో)

## "స్వర్ణకారుడు"

( 21 వ పేజీ తరువాయి)

మోసం చేశాను. దానికి ఫలితంగా యీ జన్మలోనే ఆలుబిడ్డల్ని గంగపాలు చేసుకొన్నాను. పదేళ్ళ కారాగారంలో మ్రగ్గిపోయాను. ఇక నన్ను మళ్ళీ చంపకండి మీ పాదాలు పట్టుకుంటాను! భయంతో ఒక్కొక్క మాటకూడ బల్కుకుంటూ అన్నాడు లింగాచారి.

"అసలా పాడుబుద్ధి నీ కెందుకు పుట్టాలంట?" ఇంకొకళ్ళు అడిగారు.

"క్షమించండి బుద్ధితక్కువయి పాపం చేశాను. చచ్చినపామును మళ్ళీ చంపకండి నన్ను వదిలెయ్యండి" దీనంగా ప్రార్థించాడు లింగాచారి.

"చూస్తారేంరా. మాటలుచెప్పి తప్పించుక పోవాలనుకుంటున్నాడు వెయ్యండి" ఉడుకుపాలు జాస్తిగాఉన్న ఓ యువకుడు అనటమే కాకుండా కార్యరూపేణా చేసి చూపించాడు. కాళ్ళమీద తగిలిన దెబ్బకు కుప్పలా కూలిపోయ్యాడు లింగాచారి. ఏదో మాట్లాడదామని ప్రయత్నించినా ఎవ్వరూ వినిపించుకోలేదు.

ఒకటి వెంబడి ఒకటిగా ప్రతిఅవయవం మీద కఱ్ఱదెబ్బలు తగులుతున్నాయి. లింగాచారికి ఒళ్ళంతా నజ్జు నజ్జు అయింది పరిసరాలనిండా రక్తం చిందింది. లింగాచారి బాధతో గిలగిల కొట్టుకొన్నాడు.

'ఊఁ యికచాల్లెండర్రా. కంసాలిపీనుగ చస్తుంది.' అంతటితో జాలిపడ్డాడొక వ్యక్తి. కఱ్ఱలుతిరగటం ఆగిపోయ్యాయి. రక్తంలో తడిసిపోయి విలవిల కొట్టుకొంటున్న లింగాచారిని పురుగును చూసినట్లు, అసహ్యంగాచూసి అంతా వెళ్ళిపోయారు. ఒక విషపునవ్వునవ్వి, అప్పలాచారి తలుపు బిగించుకున్నాడు.

మిటమిటలాడిస్తూ సూర్యుడు పైకొచ్చాడు. 'తనుచేసిన పాపానికి యిదే అంతిమ శిక్ష' అనుకొని బాధతో కళ్ళు మూశాడు లింగాచారి. అంతటిలో స్వర్ణకారుడి జీవితం పరిసమాప్తమయింది.

## మాధవీలత

( 18వ పేజీ తరువాయి)

పోవటం సహజం. కాని నాకు దూరం కావటమనేది మాత్రం అసహజం. నా హృదయంవిప్పి చూచుకొంటె అవ్యక్తి దర్శనం నాకులభిస్తుంది. నిద్రావస్థలో సహితం ఆమూర్తి నావూహాపథంలో విహరిస్తుంది నాహృదయదర్పణంపైన ప్రతిఫలిస్తుంది. నా మేధస్సులో సాక్షాత్కరిస్తుంది.

లతాదేవీ! అందుకే కాబోలు పరమేశ్వరుడేమిచేసినా మనమేలుకోరే చేస్తాడంటారు సంకల్ప వికల్పాలు భగవదాధీనాలు. నిజంగా మానవాధీనాలే అయితే ఈ ప్రపంచం ముందుకు నడవదేమో!

యదార్థం ఊహించుకో లతాదేవీ! ఒకప్పుడు మనం సంకల్పించుకొన్నరీతిగా నీవు నాదానివయితే ఎలావుండేదంటావు? క్షమిస్తానంటే ఒక నగ్నసత్యం నీముందుంచుతాను. నిజంగా నిన్ను నేను పొందినట్లయితే నా కౌగిలిలో కరిగిపోయేదానివేమో! ఆ ప్రేమ పరమార్థమయేదేకదూ! ఈనాటిలాగా నీవు నాహృదయదర్పణంపై సర్వథా ప్రతిఫలించేదానివా! కలల్లో సహితం సాక్షాత్కరించేదానివా! ఆనాడు నాలోని పురుషత్వం నీలోని స్త్రీత్వాన్ని. యవ్వనాన్ని. బాహ్యసౌందర్యాన్ని ప్రేమించింది. కాని ఈనాడు నాలోని ఆత్మ నీలోని ఆత్మను ప్రేమిస్తోంది. రెండు ఆత్మలు ఐక్యంకావటంకన్న మహోన్నత ప్రేమ మరొకటి ఏముంటుంది లతాదేవీ!

ఇప్పటికే చాలా రాశాను కదూ! నిజంగా ఇందులో నేను వ్రాసిందంటూ ఏమీ లేదు వ్రాయాలంటే మేధస్సునుపయోగించాలి కాని నేను చేసిందది కాదుగా! నా హృదయ ఫలకంమీద రెడీగా వున్న పంక్తుల్ని యథాతథంగా కాపీచేసి నీకు పంపుతున్నాను. అంతే! మిగిలిపోయిందేమైనా వుంటే మరోసారి వ్రాసి పంపుతా. ఇప్పటికిక శెలవు....!

## ఆంధ్రాబ్యాంకు తరలింపు

( 23 వ పేజీ తరవాయి )

అల్ప సంఖ్యాకుల స్వల్ప ప్రయోజనాల కోసం కంటే అనేకమందికి అసంతృప్తిని కలిగించే ఈ కార్యం. సుహృద్భావముతో నివారించడం. అధికారుల కనీస ధర్మము. బ్యాంకు అభివృద్ధికి అశేషంగా కృషి చేస్తున్న పాలకవర్గం తమ ధర్మాన్ని తప్పరనే ఆశిస్తున్నాము.

—ఒక పౌరుడు.

## ప్రకటన

కృష్ణా డిస్ట్రిక్టు కోర్టులో

E. O. P. 125 – E. O. P. 126 / 61

Between :

పెన్మెత్స రామభద్రరాజుగారు
- పిటీషనరు

and

1. శ్రీ రాజా అలివేలు మంగతాయారమ్మా రావు బహద్దూరు జమిందారిణిగారు
2. శ్రీ రాజా రాజ్యలక్ష్మి పాపాయమ్మా రావు బహద్దూరు జమిందారిణిగారు
3. శ్రీ రాజా మెట్లరాజు వెంకట రామకృష్ణ కొండలరావు - రెస్పాండెంట్లు

పిటీషనరు 1 & 2 రెస్పాండెంట్లు తల్లిగారయిన శ్రీ రాజా మహాలక్ష్మి వెంకాయమ్మారావు బహద్దూరుగారు 25 - 11 - 42 తేదీన వ్రాయించి యిచ్చిన తనఖా దస్తావేజులో హామీగావున్న రే పూ డి: గొల్లమండలః ముచ్చనపల్లి గ్రామంలు, అస్తులను శ్రీ గవర్నమెంటువారు యెస్టేటు abolition Act క్రింద తీసుకునే Final Compensation క్రింద డిపాజిటు చేసిన మొత్తంకు, పిటీషనరు తన క్లెయిం రికగ్నయిజు చేయించమని దాఖలు చేసిన పిటీషను నోటీస్కు 5-12 61 తేదీకి వాయిదా వేయబడినది. గనుక యెవరికైనా, యేమయినా ఆక్షేపణలున్నయెడల సదరు తేదీన పగలు 10 గంటలకు సదరు కోర్టులో హాజరుఅయి తెలుపుకోవలెను. లేనియెడల యక్సుపార్టీ వుత్తర్వులు Pass చేయుదురని. యిందు మూలంగా ప్రచురపరచటమైనది.

(Sd) మండల శ్రీనివాసరావు
అడ్వకేటు.